విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 15 అక్టోబరు 2024 8 పేజీలు

మద్యం దుకాణాలపై

సిండికేట్ల రింగాట!

- దరఖాస్తుల రూపంలో రూ.109.98 కోట్ల ఆదాయం
- ఏలూరు జిల్లాలో 144 దుకాణాలకు 5499 దరఖాస్తులు
- పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన లాటరీ విధానం
- అత్యధికంగా ఏలూరు నగరంలో 21 దుకాణాలు కేటాయింపు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : మద్యం దుకాణాల కేటాయింపులో ఎట్టకేలకు సిండికేట్లదే పైచేయి అయ్యింది. ఎన్నో సంవత్సరాల తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం పూనుకోవడంతో సిండికేట్లు తమ పైరవీలకు పనిపెట్టారు. ఇందులో భాగంగానే ఆది నుండి మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు వచ్చిన దరఖాస్తుదారులను ఎమ్మెల్యేల అనుచరులు అడ్డుకుంటూ వస్తున్నారనే ▶మిగతా 2లో..

రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులు

రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ రామానాయుడు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని పాలకొల్లు మండలం, గోరింటాడ, సగంచెరువు గ్రామాలలో సోమవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు లాంచనంగా ప్రారంభించారు. అతి చిన్న గ్రామాలైన గోరింటాడా సగం చెరువు గ్రామాలలో రూ. 2 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. రానున్న కాలంలో పల్లేసీమలకు పూర్తి స్థాయిలో రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. అతిచిన్న రెండు గ్రామాలకు ఒక్కరోజులో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చేసుకోవడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్య పడిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాస రావు, కలవకొలను దుర్గా రామస్వామి, డిప్యూటీ తహశీల్దార్ జి.నరేష్ కుమార్, ఈవోపీఆర్డి టి.మూర్తి బాబు, ఏఇ లు వర్ధనపు శ్యాంబాబు, వి.వి. రమణ, గ్రామ సర్పంచులు మండెల పావని నాని, కడలి నాగమణి, ఎంపిటిసి మామిడిశెట్టి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో తుపాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుసున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. తుపాను నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై సోమవారం మంత్రి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు సూచనలు చేశారు. అల్పపీడన ప్రభావంతో ఈనెల 14వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కాకినాడ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో కాకినాడ నగర పరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరపాలక సంస్థ కమిషనర్ భావన, ఇంజినీరింగ్, తదితర విభాగాల అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలపై దృష్టిసారించాలని సూచించారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. అవసరమైతే వారిని పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వెల్లడించారు. వర్షం నీరు బయటకు పోయే మార్గాలను పూర్తిగా శుభ్రం చేసి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు సరఫరా చేయాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరాకు ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాల న్నారు. వరద నీటిని తొలగించడానికి సహాయక చర్యల కోసం జేసీబీలు, ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని కమిషనర్ భావన తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ విభాగాధిపతులు, ప్రత్యేక అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా లాటరీ ప్రక్రియ

- పశ్చిమగోదావరి జిల్లాలో 175 మద్యం షాపులకు 5,627 దరఖాస్తులు
- రూ.112.54 కోట్ల దరఖాస్తు రుసుము
- ఎంపికైన షాపులకు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతు రూ.19.25 కోట్లు జమ

విశాలాంధ్ర-భీమవరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో మద్యం షాపుల ఎంపిక ప్రక్రియను అర్జీదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం పెద్దఅమిరం నిర్మలాదేవి ఫంక్షన్ హాల్‌లో జిల్లాలోని 175 మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమక్షంలో నిర్వహించారు. ఉదయం గం. 8లకే ప్రారంభమైన లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం 2.00 గంటల వరకు కొనసాగింది. లాటరీ ప్రక్రియలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి టోకెన్ల ద్వారా స్వయంగా లాటరీ తీశారు. తొలుత భీమవరం స్టేషన్ పరిధిలోని మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను ప్రారంభించి తణుకు స్టేషన్ పరిధిలోని మద్యం షాపుల లాటరీ ప్రక్రియతో ముగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ 2024-2026కు జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు కోసం లాటరీ ▶మిగతా 2లో..

ప్రాణసంకటం... కెనాల్‌రోడ్డు

విశాలాంధ్ర - సామర్లకోట : కాకినాడ జిల్లాలో సామర్లకోట నుండి కాకినాడ వెళ్లే రోడ్డు ప్రాణసంకటంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కెనాల్ రోడ్డు మొత్తం గుంతలమయమైంది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఈ గుంతలలో పడి ప్రమాదాల బారిన పడుతూ ప్రాణాలను విడుస్తున్నారు. మరికొందరు ఆసుపత్రి పాలవుతున్నారు. గడిచిన వారం రోజులలో కెనాల్ రోడ్లో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆదివారం తాళ్లరేవు మండలం జార్జ్ పేటకు చెందిన భార్యాభర్తలు బైక్ పై పెద్దాపురం వెళుతుండగా వికె రాయపురం వద్ద గుంతలో పడిపోవడంతో దొంతన ▶మిగతా 2లో..

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిఎస్సి పరీక్షకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

విశాలాంధ్ర -ఏలూరు : ఏలూరు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా డిఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వి. జయప్రకాష్ తెలిపారు. జిల్లాలో డీఎస్సీ పరీక్షకు హాజరవుతున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు టెట్ అర్హత కలిగి ఉండి వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలలోపు ఉండాలన్నారు. అర్హత,ఆసక్తి ఉన్న ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఈనెల 27న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. అందులో అర్హులైన అభ్యర్థులను మెరిట్ లిస్ట్ ప్రకారం ఉచిత డీఎస్సీ,శిక్షణకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఇతర వివరాలకు www.jnanabhumi.ap.gov.in వెబ్ సైట్లో పరిశీలించాలని వారు కోరారు.

పట్టభద్రుల ఓటు ప్రతి ఒక్కరూ నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - కైకలూరు : స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వగ్రామం వరాహ పట్నం గ్రామంలో ఆయన నివాసం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బంగా సాంబిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో 2020-2021 విద్యా సంవత్సరానికి డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేయించి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల భద్రత కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, పూల రామచంద్రరావు (రాజి) మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు అన్నారు. బ్యాంక్ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో మ్యాక్సీ వహిజాయ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి, గన్నాబత్తుల తులసమ్మ పెదతాత కళ్యాణ మండపం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్సలు చేయించుకోవాలని, అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీకృష్ణదేవ రాయ సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు కాగిత వీర మహాకాళి రావు, మెంటే పార్థసారథి మాట్లాహుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స కూడా అందిస్తున్నారని, కళ్ళద్దాలను కూడా అందిస్తున్నా మని అన్నారు. అనంతరం 200 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వ హించారు. కార్యక్రమంలో రామాయణం రమేష్ బాబు, కె.శ్రీరాములు, చెరుకువాడ రంగసాయి, సమతం సత్యనారాయణ, బండి సత్యనారా యణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కెనాల్‌రోడ్డు

(1వ పేజీ తరువాయి)

ఆదిలక్ష్మి (60) మృతి చెందింది. సోమవారం సామర్లకోటకు చెందిన కొంతమంది కుటుంబ సభ్యులు ఆటోలో కాకినాడ బంధువుల ఇంట్లో కార్యక్రమానికి వెళుతుండగా వికేరాయపురం వద్ద ఆటో బోల్తా పడటంతో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. హుటా హుటిన స్థానికులు స్పందించి 108 ద్వారా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వాలు మారుతున్నా కాకినాడ - సామర్లకోట రోడ్డు పరిస్థితి మాత్రం మారడంలేదు. నిత్యం సామర్లకోట- కాకినాడకు అనేకమంది ఉద్యోగ వ్యాపార నిమిత్తం ప్రయాణిస్తూ ఉంటారు. కాకినాడ జిల్లా ప్రధాన కార్యాలయాలు కలెక్టరేట్, ప్రభుత్వ ఆసుపత్రికి కాకినాడ జిల్లా నలుమూలల నుండే కాకుండా అనేక ప్రాంతాల నుండి కాకినాడ చేరుకునేందుకు ఈ సామర్లకోట కాకినాడ ప్రధాన రహదారి ద్వారానే రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణం ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు స్పందించి రోడ్లు వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నారు.

లాటరీ ప్రక్రియ

(1వ పేజీ తరువాయి)

ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేశామన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపుల కోసం మొత్తం 5,627 దరఖాస్తులు దాఖలు అయ్యాయని, ఒక్కొక్క దరఖాస్తుకు రూ.2లక్షలు చొప్పున రూ.112.54 కోట్లు దరఖాస్తు రుసుము వసూలు అయ్యిందన్నారు. సోమ వారం నిర్వహించిన లాటరీ ద్వారా ఎంపిక చేసిన 175 మద్యం షాపులకు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతు రూ.19.25 కోట్లు జమ అయి నట్లు తెలిపారు. లాటరీ నిర్వహణ ప్రక్రియలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్,జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డా.ఆర్.ఎస్ కుమారేశ్వరన్, డిపో మేనేజర్ రంగారెడ్డి, సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో వై.భవాని శంకరి, డి.ఎస్.పి ఆర్.జి జై సూర్య, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

రింగాట

(1వ పేజీ తరువాయి)

ప్రచారం జోరుగానే సాగింది. ఆ ప్రచారానికి ఊతమిస్తూ సోమవారం ఏలూరులోని చలసాని గార్డెన్స్‌లో జరిగిన మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ వద్ద జిల్లాలోని ఎమ్మెల్యేల అనుచరుల హడావిడి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కొంతమంది ఎమ్మెల్యేల అనుచరులను మద్యం దుకాణాల లాటరీ జరిగే ఫంక్షన్ హాల్ లోనికి అనుమతించని కారణంగా ఏకంగా పోలీసు అధికారులతోనే వాగ్వాదానికి దిగిన సందర్భం చోటుచేసుకోవడం గమనార్హం. ఏలూరులో నిర్వహించిన మద్యం దుకాణాల లాటరీ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆవులయ్య పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఏలూరు జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 144 మద్యం దుకాణాలను ప్రొహిబిషన్ మరియు అబ్కారీ శాఖ కేటాయించింది. ఇందులో భాగంగా అత్యధికంగా ఏలూరు నగరానికి 21 మద్యం దుకాణాలను కేటాయించారు. జిల్లాలో దుకాణాల లాటరీ ప్రక్రియలో భాగంగా తొలి షాపును ఏలూరు నగరానికి చెందిన కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు దక్కించుకున్నారు. ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు రూ.2 లక్షలు దరఖాస్తు రుసుముగా నిర్ణయించడంతో చివరి రోజైన ఈ నెల 11వ తేదీ వరకు మొత్తం 5499 మంది మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విధంగా దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి 109 కోట్ల 98 లక్షల రూపాయలు ఆదాయం సమకూరింది. జిల్లాలోని 121 దుకాణాలకు లైసెన్స్ ఫీజు కింద ఏడాదికి 65 లక్షల రూపాయలను నిర్ణయించగా 23 దుకాణాలకు మాత్రం 55 లక్షల రూపాయలను లైసెన్స్ ఫీజుగా నిర్ణయించారు. వీటిలో ఏజెన్సీ, మెట్ట ప్రాంతంలో ఉన్న దుకాణాలకు మాత్రమే లైసెన్స్ ఫీజు తగ్గించారు. ఈ విధంగా మెట్ట ప్రాంతం పరిధిలో ఉన్న చింతలపూడిలో 2, జంగారెడ్డిగూడెం అర్బన్ 7, నిడమర్రులో 3, ఏజెన్సీ పరిధిలో ఉన్న కుకునూరు 2, జీలుగుమిల్లి 2, వేలేరుపాడు 1, పోలవరం 3 దుకాణాలతో పాటు మండవల్లిలోని మూడు దుకాణాలకు ఏడాదికి 55 లక్షల రూపాయలను లైసెన్స్ ఫీజు కింద నిర్ణయించారు. ఈ విధంగా రెండు సంవత్సరాల కాల పరిమితికి ఎక్సైజ్ శాఖ

మద్యం దుకాణాలను కేటాయించింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ సాయంత్రం 3:45 గంటలకు ముగిసింది.

లాటరీ విధానంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు పర్యవేక్షణలో ఇద్దరు డిఎస్పీలు, 16 మంది సిఐలతో పాటు ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లను కలిపి మొత్తం 119 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించారు. దీంతో లాటరీ జరుగుతున్న ప్రాంతంలో ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. మద్యం దుకాణాల లాటరీలను జిల్లా కలెక్టర్ కే.వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి స్వీయ పర్యవేక్షణలో కొనసాగింది. లాటరీ విధానాన్ని కలెక్టర్ స్వయంగా నిర్వహించారు. దరఖాస్తుదారుల టోకెన్లను లాటరీ పద్ధతిలో తీసి కలెక్టర్ ప్రకటించారు. లాటరీ జరుగుతున్న ప్రాంగణంలో కేవలం దరఖాస్తుదారుడు లేదా వారి తరఫున హాజరయ్యే వ్యక్తికి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకొని లోనికి అనుమతించారు. జిల్లావ్యాప్తంగా మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ ఏలూరులో నిర్వహించడంతో చలసాని గార్డెన్స్ ప్రాంతంలో దరఖాస్తుదారులతో సందడి వాతావరణం నెలకొంది.

కలుపుమందు తాగి యువకుడి మృతి

విశాలాంధ్ర-టి.నరసాపురం: కలుపు మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఎస్ ఐ ఎం. జయబాబు తెలిపిన వివరాల ప్రకారం తెడ్లం గ్రామానికి చెందిన పిన్ని బోయిన సుబ్బారావు రెండో కుమారుడు పృథ్వీ గత రెండు సంవత్సరాలుగా స్థానిక పురుగులమందు షాపులో పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత రెండు నెలలుగా తండ్రిని స్పోర్ట్స్ బైక్ కొనమని అడుగుతుండగా అప్పులు తీరాక కొంటానని చెబుతుండడంతో మనస్తాపానికి గురైన యువకుడు ఈనెల 12న రాత్రి ఇంటి వెనుక ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

కుటుంబ సభ్యులు చింతలపూడి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి సుబ్బారావు ఫిర్యాదుతో ఎస్ఐ ఎం. జయ బాబు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

విశాలాంధ్ర- తణుకు: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు ఆరిమిల్లి పేర్కొన్నారు. నియోజకవర్గం లోని కె.సముద్ర గట్టు వద్ద గ్రామదర్శిని, పల్లె పండుగ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమా

నికి తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో అభివృద్ధిపై నిర్లక్ష్యం అయ్యిందన్నారు,గ్రామదర్శిని- పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి ప్రణాళికలు కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు.నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర -కాళ్ళ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘు రామకృష్ణంరాజు పలు సిసి రోడ్లకు శంకు స్థాపన చేశారు. పెద్ద అమరం, జక్రం గ్రామంలో సుమారు రూ.55 లక్షల ఎం జి ఎన్ ఆర్ ఇ జి సి నిధులతో

పనులను ప్రారంభిస్తు న్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు శోభ సంతరించుకునేలాగా పనులన్నీ సంక్రాంతి నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు.

నియోజకవర్గంలో ఆ పరిష్కృతంగా ఉన్న చెరువుల పూడిక, పాఠశాలలో ప్లే గ్రౌండ్, మురుగునీటి సమస్యలను దాతలు,ప్రభుత్వ సహకారంతో పూర్తి చేస్తామని ఉండి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొక్కు సోమేశ్వరరావు, కటారి నరసింహరాజు, మండల స్థాయి అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురువుకు సత్కారం

విశాలాంధ్ర-తణుకు: తణుకు పట్టణానికి చెందిన వంగ రాధాకృష్ణ అనే తాపీ మేస్త్రి తనకు పని నేర్పిన గురువు నూకల సత్యనారాయణ ను సోమవారం తణుకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆధ్వ

ర్యంలో శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శిష్యుడు వంగ రాధాకృష్ణ 4గ్రాముల బంగారంను గురువు నూకల సత్యనారాయణ కు అందజేసి పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ గురువు ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు బొల్లాడ నాగరాజు,జిల్లా కార్యవర్గసభ్యులు రాసాబత్తుల అను కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు, తణుకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొక్కిరిమెట్టి సత్తిబాబు,నూకల నాగేంద్ర, పి.కొండయ్య, ఆకేటి సూరిబాబు, జీల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,పైబోయిన సత్యనారాయణ ,నూకల మణికంఠ, భవన నిర్మాణ కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -భీమవరం: బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని పశ్చిమ గోదావరి జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎ.రఘునాథ్ బాబు ఆదేశించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైన ఎదుర్కొ నేందుకు అధికారులు మరియు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు.

జిల్లా కలెక్టర్, విశాఖపట్నం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకుగాను భీమవరం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో 9440902926, 9490610143 నెంబర్లతో 24 గంటలపాటు 3 షిప్టులలో పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వర్షం కారణంగా ఏదైనా విద్యుత్ అంతరాయం లేదా సమస్య తలెత్తితే దగ్గరలోని విద్యుత్ సెక్షన్ ఆఫీసునకు గాని, టోల్ ఫ్రీ నంబరు 1912కు గాని కంట్రోల్ రూమ్, సర్కిల్ ఆఫీస్, భీమవరం నెంబర్-9440902926, 9490610143 లకు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేస్తే సమస్యను వెంటనే పరిష్కరించనున్నట్టు తెలిపారు.

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ

- ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రారం భించారు. ఉపాధి హామీ పథకం నిధులతో పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ధర్మరాజుభూమి పూజలు చేశారు.

వెల్లమిల్లి గ్రామంలో రూ.10 లక్షలు, చేబ్రోలు లో రూ.15 లక్షలు, గోపినాధపట్నం రూ.15 లక్షలు, రామచంద్రపురం రూ.4 లక్షలు, బాదంపూడి రూ. 10 లక్షలు, ఉప్పాకపాడు రూ. 12. 50 లక్షలు, తొలి రోజు రూ 66.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే సి. సి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె పండుగ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగిందన్నారు. అభివృద్ధి పనులు చేయటమే కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

డి.ఎడిక్షన్ కేంద్రాల నిర్వహణకు నిధి ఏర్పాటు చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ ఆధ్వర్యంలో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తుల ద్వారా రూ.1797.64 కోట్ల ఆదాయం వచ్చిందని,మద్యం దరఖాస్తుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇతర కార్యక్రమాలకు వాడ కుండా ఆ నిధులను డి.. ఎడిక్షన్ కేంద్రాల ప్రత్యేక నిధిగా ఉంచి, కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు. మద్యాన్ని ఆదాయ వనరుగా ఎంచుకోవడం హేయమైన చర్య అని విమర్శించారు. మద్యం వల్ల మహిళలు, పిల్లలు, సమాజం పాడవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం కారణంగా ప్రతినిత్యం మహిళల మీద, అత్యాచారాలు, అకృత్యాలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక తేటతెల్లం చేస్తుందన్నారు. ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులు ఇవ్వడం వలన రాష్ట్రవ్యాప్తంగా వేలమంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మద్య రహిత సమాజాన్ని అందించడానికి కృషి చేయాలని కోరారు. కేంద్ర సామాజిక న్యాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో డి ఎడిక్షన్ కేంద్రాలు నడుస్తున్నాయని,అయితే ప్రభు త్వాన్ని డి.. ఎడిక్షన్ కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కర రావు అన్నారు. సోమవారం కలెక్టరేటు మీకోసం సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు తో పాటు జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డి.ఎం సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించా లని, తదుపరి నాణ్యమైన రీతిలో పరిష్కరిం చాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం

విశాలాంధ్ర - కైకలూరు : నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. 'పల్లె పండగ' వారోత్సవాల ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సోమవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రహదారుల నిర్మాణాలకు ఎన్డీఏ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. నియోజకవర్గ కేంద్రం కైకలూరు తదితర గ్రామాల్లో నూతన రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ భూమిపూజ చేశారు. కైకలూరు కెనాల్ రోడ్డు పరిధిలో దండు రంగరాజు ఇంటి నుంచి ఎన్జీఓల కాలనీ వరకు రూ.57 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే కామినేని భూమి పూజ చేశారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్య మిస్తున్నామన్నారు. .ఈ కార్యక్రమంలో పెన్మెత్స త్రినాథ్ రాజు,సర్పంచ్ దాసం మేరి నవ రత్న కుమారి, కొల్లి బాబి,పూలా రామచంద్రరావు(రాజి) ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రామోత్సవం

విశాలాంధ్ర -పెనుగొండ: దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామంలో బస్టాండ్ సెంటర్లో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద నవరాత్రులు తొమ్మిది రోజులు పూజలు అందుకున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమకు అభిషేకాలు, కుంకుమ పూజలు జరుపుకుని సోమవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బ్యాండ్ మేళాలతో అమ్మవారి గ్రామోత్సవంనిర్వహించారు. ఘటాల దిబ్బ జై దుర్గ భవాని యూత్ వారు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి గ్రామోత్సవం కనుల పండుగ నిర్వహించారు.

సమ్మెకు దిగుతాం

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న క్లాప్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెకు దిగుతామని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ క్లాప్ డ్రైవర్స్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కార్మికు లకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, పి. ఎఫ్, ఇఎస్ఐ కల్పించాలని, కనీస వేతనం రూ 18.500 ఇవ్వాలని, క్లీన్ అండ్ గ్రీన్ వాహనాల మరమ్మతులను ప్రభుత్వం భరించా లని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి శివ ఆర్.రమణ, దైవ రాజు, బి.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పల్లెసభలతో పరిష్కారం

విశాలాంధ్ర-పెంటపాడు: జనసేన పల్లెపోరులో ఊరు రా తిరిగి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని శాసన సభ్యునిగా ఎన్నికైన అనంతరం పల్లె పండుగ పేరుతో ఏర్పాటు చేసిన గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం పెంటపాడు, ఆకుతీగ పాడు గ్రామాల్లో పల్లె పండుగ గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా భాగ స్వామ్యంతో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. పెంటపాడు గ్రామంలో సుమారు రూ. 25లక్షలతో పలు డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. నూతనంగా నిర్మించిన రెండు కాలువ రేవులను ఆయన ప్రారంభించారు. గ్రామాల్లోనూ అభివృద్ధి పనులకు దాతల సహకారంతో నిర్దిష్టమైన ప్రణాళిక బద్ధంగా చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏడిద శ్రీనివాస్, ఎండిఓ సిహెచ్ బాలాజీ వెంకటరమణ, ఎంపీపీ దాసరి హైమావతి, సర్పంచ్‌లు తాడేపల్లి సూర్యకళ, దాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ మండలంలో మద్యం షాపులు దక్కించుకున్నది వీరే...

విశాలాంధ్ర పెనుగొండ: తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెనుగొండ మండలంలో కేటాయించిన 9 మద్యం షాపులను లాటరీలో దక్కించుకున్న వివరాలను ఎక్సైజ్ సీఐ మణికంఠరెడ్డి తెలియజేశారు . 147వ షాపు గణేషుల తులసి, రెడ్డి సతీష్ కుమార్ (148), తోట జగదీష్ (149),ఉప్పలపాటి బాబు (150), ఉప్పలపాటి లక్ష్మణరావు (151), తొంట వెంకటసుబ్రహ్మణ్యం (152), కామన గణేశ్వరరావు (153), పప్పు సత్య నారాయణరెడ్డి (154), సానబోయిన నారిన సాయి (155) దక్కించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

భార్యకు గాయాలు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బాదంపూడి వద్ద జాతీయ రహదారి సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మిడి గ్రామానికి చెందిన యర్రా పెద్దిరాజు (60) ఆయన భార్య నాగమణితో కలసి టీవీఎస్ మోపెడ్ మీద ఉంగుటూరు వెళ్లారు. అక్కడి నుంచి సొంతూరు బొమ్మిడి వెళ్తుండగా బాదంపూడి జంక్షన్ దాటే క్రమంలో రావులపాలెం నుంచి హైదరాబాదు వెళ్లే కారు ఢీకొంది. ఘటనలో భర్త మృతిచెందగా, భార్యకు గాయాలయ్యాయి.

రాష్ట్ర అభివృద్ధి కూటమికే సాధ్యం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కూటమి పార్టీలకే సాధ్యమని, పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు

చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమాలలో భాగంగా మండలంలో సోమవారం కన్నాపురం, దిప్పకాయలపాడు, గ్రామాలలో రూ.6 కోట్లతో నూతనంగా నిర్వహిస్తున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో , ఒకేసారి రికార్డు స్థాయిలో సిసి రోడ్ల నిర్మాణానికి పలు అభివృద్ధి పనుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టం అని ఆయన అన్నారు. పల్లె పండుగలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.4500 కోట్లతో, రాష్ట్రవ్యాప్తంగా 30 వేల పనులను చేపట్టనుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో 13,324 గ్రామా లలో ఒకేసారి పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కన్నాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి సీనియర్ నాయకులు గొడవర్తి ఈశ్వర విద్యాసాగర్, కన్నాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పల పద్మ, దిప్పకాయలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ సున్నం శాంతకుమారి, టిడిపి జనసేన పార్టీలో నాయకులు పాల్గొన్నారు.

మద్యం లాటరీ వద్ద పటిష్ట బందోబస్తు : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో పటిష్ట బందోబస్తు నడుమ మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. స్థానిక చలసాని గార్డెన్స్ లో నిర్వహిస్తున్న ప్రభుత్వం మద్యం షాపుల లాటరీ వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును ఎస్పీ పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. లాటరీ సజావుగా పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు కానీ, ట్రాఫిక్ కానీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎస్పీతో పాటు ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, అది ప్రసాద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

తణుకు పురపాలక సంఘం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.1684/18/2024/E1 తేది:10-10-2024

తణుకు పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

			ఇ.సి.వి. (రూ.లక్షలలో)
1.	రోడ్డు పనులు	6 నెం.లు	60.12
2.	డ్రయిను పనులు	1 నెం.	10.85
3.	ఇతరములు	2 నెం.లు	5.80
4.	ఎలక్ట్రికల్ పనులు	1 నెం.	19.21

సంబంధిత వివరములకు www.apeprocurement.gov.in వెబ్సైటు నందు ది.16-10-2024వ తేదీ నుండి చూడవచ్చును.

కమిషనరు, తణుకు పురపాలక సంఘం

కాలేజీ విద్యార్థులకు భోజన, వసతి కల్పించండి

విశాలాంధ్ర-లింగపాలెం: స్టూడెంట్స్ పెరిగారు,ఫ్యాకల్టీ లెక్చరర్లను నియమించారు, బోధనకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేశారు, కానీ స్టూడెంట్స్ కాలేజీకి రావటానికి ఇబ్బందులు ఎదురవటంతో సమస్య నెలకొంది. ధర్మాజీగూడెంలోని ప్రభుత్వ ఎం.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి ఇది. దాదాపు పాతికేళ్ల తర్వాత కాలేజీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఇన్నేళ్ల వరకు పదిమందిలోపు ఉండే విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 మంది చేరారు. వీరికి బోధన చేసేందుకు ప్యాకల్టి స్కీములో లెక్చరర్లను నియమించారు. ఇప్పుడు అసలు సమస్య విద్యార్థులకు ఎదురైంది.కాలేజీకి అనేక గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా సదుపాయాలు లేవు. బస్సు సర్వీసులు ఈ గ్రామాల్లో తిరగవు. ఆటోలో రావాలన్నా సకాలంలో అవి ఉండవు.కాలేజీకి వచ్చేసరికి చాలా సమయం పడుతుంది.పాఠాలు వినేందుకు సమయమే ఉండటం లేదు. పాఠాలు బోధించేందుకు కాలేజీలో డిజిటల్ బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. ఎంతో వ్యయంతో వీటిని చేసినా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది.

కాలేజీకి వచ్చే విద్యార్థులంతా పేదవారు కావడంతో వీరికి ద్విచక్ర వాహనాలు కూడా లేని పరిస్థితి.ఈ ఏడాదిలో ఇప్పటివరకు కొంత సమయం గడిచిపోయింది. ఇకనుంచి జరిగే తరగతులు సక్రమంగా జరగాలి. విద్యార్థులకు ఇదే ముఖ్యమైనది.మరో నాలుగు నెలలు గడిస్తే పరీక్షలు వచ్చేస్తాయి. సకాలంలో కాలేజీకి రాలేకపోతే పాఠాలు వినే పరిస్థితి ఉండదు. అధికారులు ఈపరిస్థితులను పరిశీలించి ఈకాలేజీలో ఉన్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎక్కువమంది విద్యార్థులు ఎస్సీ, బీసీ లకు చెందినవారు. వీరికి ధర్మాజీగూడెంలో ఉన్న హాస్టల్లో వసతి కల్పించాలని కోరుతున్నారు.ఈ ఏడాది వసతి కల్పిస్తే వచ్చే ఏడాది నుంచి ప్రత్యేక కాలేజీ హాస్టలును ఏర్పాటు చేయాలని విద్యార్థులు అంటున్నారు. ఒకప్పుడు ఈ కాలేజీకి హాస్టల్ సౌకర్యం ఉండేది. కొన్ని ప్రతికూల పరిస్థితుల వల్ల దాన్ని తీసివేశారు. తిరిగి హాస్టల్ ఏర్పాటు చేయాలి. హాస్టల్ను కాలేజీ ఆవరణలో నిర్మించేందుకు అనువుగా ఉంది. కాలేజీకి విశాలమైన స్థలం ఉండటంతో ఇక్కడే నిర్మించవచ్చు. ఈఏడాది మాత్రం గ్రామంలో ఉన్న హాస్టళ్లలో భోజన, వసతి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, లెక్చరర్లు కోరుతున్నారు. జాప్యం చేయకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వీరంతా అభిప్రాయపడుతున్నారు.

ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల కేటాయింపు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెల్లడించారు.

సోమవారం ఉదయం స్థానిక చలసాని గార్డెన్స్ లో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం 4 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫీ తో చిత్రీకరించినట్లు చెప్పారు.

ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 144 మద్యం దుకాణాలకు 5,499మంది టెండర్లు దాఖలు చేయగా, 144 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 144 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.ఆవులయ్య, అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు,ఇన్చార్జి డి ఆర్ ఓ దేవకీదేవి,ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ ,డిఎస్ డి.శ్రవణ్ కుమార్,పి జడ్పీ సీఈవో కె.సుబ్బారావు,డి ఆర్ డి ఎ పిడి ఆర్.విజయరాజు, డిఎస్ ఓ ఆర్ఎస్ఎస్ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి, కె.భాస్కర్ తహసీల్దార్ శేషగిరి, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్ 21, ఏలూరు రూరల్ 4, దెందులూరు మండలం 4, పెదపాడు మండలం 11, చింతలపూడి నగర పంచాయతీ 2, చింతలపూడి రూరల్ 3, కామవరపుకోట మండలం 4, లింగపాలెం మండలం 4, టి.నరసాపురం మండలం 3, భీమడోలు మండలం 7, ద్వారక తిరుమల మండలం 5, ఉంగుటూరు మండలం 7, నిడమర్రు మండలం 3, జంగారెడ్డిగూడెం అర్బన్ 7, జంగారెడ్డిగూడెం రూరల్ 4, కుక్కునూరు మండలం 2, పోలవరం మండలం 3, కొయ్యలగూడెం మండలం 5, కైకలూరు మండలం 14, ముదినేపల్లి మండలం 5, మండవల్లి మండలం 3, నూజివీడు అర్బన్ 3,నూజివీడు రూరల్ 4,ఆగిరిపల్లి మండలం 4,చాట్రాయి మండలం 2,ముసునూరు మండలం 3, జీలుగుమిల్లి మండలం 2, వేలేరుపాడు మండలం 1 బుట్టాయిగూడెం మండలం 4 షాపులకు లాటరీ విధానంలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిగాయి.

ఏలూరు కార్పొరేషన్‌లో కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర - ఏలూరు : ప్రస్తుతం వాతావరణం ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా రాబోవు రోజుల్లో ఏర్పడే భారీ వర్షాలు దృష్ట్యా ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా తగు సహాయం నిమిత్తం ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు.ప్రజలకు ఏదైనా సహాయ సహకారములు పొందవలెనన్న 08812-232101 - 08812-222200 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించవచ్చునన్నారు.

పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర-మండవల్లి: నియోజకవర్గంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది. సోమవారం భైరవపట్నం, లింగాల, కానుకొల్లు గ్రామాలలో శాసన సభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సిమెంట్ రోడ్డుకి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 13 వేల గ్రామాలలో ఒకే రోజు గ్రామ సభలు పెట్టి రూ. 4500 కోట్లతో గ్రామీణ ఉపాధి పథకం కింద నరేగా సిమెంట్ రోడ్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని, మండలంలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం శంకు స్థాపన వారోత్సవాలు పూర్తి చేయాలని,నరేగా రోడ్లు ప్రభుత్వం అనుకున్న సమయానికి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'తెంపల్లి' పద్య రచనలు అజరామరం

విశాలాంధ్ర- ఉంగుటూరు : విఖ్యాత పద్య రచయత, తెలుగు పండితుడు కీ.శే. తెంపల్లి ఆంజనేయులు రచనలు కాల పరీక్షకు తట్టుకొని నిలిచే అత్యుత్తమ రచనలని ప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రవచన కర్త జటావల్ల భుల జగన్నాథం అన్నారు. తెంపల్లి ఆంజనేయులు రచించిన వేదాంత డిండిమము, సౌందర్య లహిరి పద్యానువాద గ్రంథాలపై జగన్నాథం ఆదివారం ప్రసంగించారు. తెంపల్లి ఆంజనేయులు తనయుడు ప్రభాకర్, నేతి రాజా రమేష్ జగన్నాధం ను కలిసి తెంపల్లితో జగన్నాథం అనుబంధాన్ని అడిగి తెలుసుకున్నారు.

మహారాజశ్రీ నరసాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

Creditor I.P.No.1/2021

పిటీషనర్ : గొట్టుముక్కల గోపాలరాజు

రెస్పాండెంట్స్ : కండిబోయిన కృష్ణకిషోర్ & ఇతరులు

1వ రెస్పాండెంట్ :

కండిబోయిన కృష్ణకిషోర్ S/o.(లేటు) రామకృష్ణారావు, హిందూ, వయస్సు37సంవత్సరాలు,వ్యాపారం, డోర్‌నెం. 11-1-71, చిన్నమసీదు వీధి, నరసాపురం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా. NSPJCJC

పై నంబరు క్రెడిటర్ ఐ.పి లో మీకు జారీ కావలసిన నోటీసులు శ్రీ కోర్టువారు చాలా పర్యాయములు మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను పంపించినప్పటికిన్నీ మీరు ఉద్దేశ్య పూర్వకముగా Avoid చేయుచున్నందున మీరు ది.16.10.2024వ తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

చిలకలపూడి శ్రీనివాస్ M.A.LL.B.

నరసాపురం, అడ్వకేట్, భీమవరం,

ది. 15.10.2024 సెల్: 9494095999

రావులపాలెంలో ప్రజా సమస్యల తిష్ట

- పరిష్కరించేందుకు కృషి
- ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర – రావులపాలెం : రావులపాలెంలో ప్రజా సమస్యలు తిష్ట వేశాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావుల పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ప్రజల సమస్యలు పేరుకుపోయాయని ఆ కష్టాల నుండి తొలగించాలని ప్రజా దర్బార్‌లో వినతులు ఇస్తున్న అర్జీ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభిరామయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని రావులపాలెం మండలం రావులపాడు గ్రామ మల్లాయిదొడ్డిలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అట్టహాసంగా ప్రారంభించారు.

కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశం

విశాలాంధ్ర – పెదపూడి : పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుండి 21వ తేదీ వరకు నిర్వహించే సిసి రోడ్ల శంకుస్థాపనలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొనే కార్యక్రమాలపై ఎంపీడీవో నరేంద్ర రెడ్డి సమావేశం నిర్వహించారు. సోమవారం పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో కార్య దర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఈఓ ఆర్‌డి ఎంఎస్ఎం రెడ్డి, ఏఈపిఆర్ స్వామి, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, ఎన్ఆర్ ఈజీ ఎస్ ఏపీవో సత్యనారాయణ, వెలుగు చినబాబు ప్రణాళిక రూపొందించారు. రాబోయే తుఫాను వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా పంచాయతీ, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు.

కోడి పందేలస్థావరాలపై పోలీసుల దాడి : ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర – జగ్గంపేట : మండలంలోని కాట్రావులపల్లిలో రహస్యంగా నిర్వహిస్తున్న కోడి పందాలపై సోమవారం పోలీసులు దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రఘు నాథరావు తెలిపిన వివరాలు ప్రకారం తనకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి ఇద్దరు పందెం రాయుళ్లను అదుపు లోకి తీసుకుని, వారి వద్ద నుంచి రెండు కోడిపుంజులు, రూ.1050 నగదును స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేశామన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర – రాజోలు : పల్లె పండుగతో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ గ్రామ సభల్లో అందిన ప్రతిపాదనల నేపథ్యంలో మంజూరైన ఉపాధి పనుల ప్రారంభ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేది గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రారంభించారు. తొలుత ఆయన అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అంతర్వేది, వివి మెరక, కేసుపదాసు పాలెం, గొంది గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో 11 కోట్ల 30 లక్షల వ్యయంతో 206 సీసీ రోడ్లు నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మందపల్లి లంక భూములపై సెక్షన్22ను తొలగించండి

విశాలాంధ్ర – కొత్తపేట : మండల పరిధిలోని మందపల్లి కేదార్లంక లంక భూములపై ఉన్న 22 సెక్షన్ తొలగించాలని కోరుతూ కంఠంశెట్టి శ్రీను ఆధ్వర్యంలో గుబ్బల మూర్తి లంక భూమల రైతులు కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించారు. సెక్షన్ 22/A వలన లంక భూమి రైతులకు ఇబ్బందిగా ఉందని, రైతులకు ఎంతో నష్టం కలిగిస్తుందని ఆర్డీవోకు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న జిరాయితీ భూములకు రిజిస్ట్రేషన్ లావాదేవీలు జరగడం లేదని తెలిపారు. గత రెండు సంవత్సరముల వరకు ఎటువంటి ఇబ్బంది లేదని సెక్షన్ 22/ఏ చేర్చినప్పటి నుండి బ్యాంకులలో రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు అందటం లేదు. రైతులకు ఎటువంటి లబ్ధి చేకూరడం లేదు. భూములన్నీ చిన్న కారు రైతులు చెందినవే కావడంతో వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్డీవో పి శ్రీకర్ వద్ద రైతులు వాపోయారు. తక్షణమే సెక్షన్ 22/A తొలగించి రైతులను ఆదుకోవాలిందిగా కంఠంశెట్టి శ్రీనివాస్ గుబ్బల మూర్తి ఆర్డీవో పి శ్రీకర్‌ను కోరారు. ఈ మేరకు మందపల్లి, కొత్తపేట, కేదార్లంక మూడు గ్రామాలకు చెందిన రైతులు వినతిపత్రం అందించారు.

పల్లెల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

విశాలాంధ్ర – రౌతులపూడి : పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రతిపాదు మండలం ఏలూరు, చిన శంకర్లపూడి, పెద శంకర్లపూడి గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేసిందని, పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసింది అన్నారు. పంచాయతీలకు నిధులు విధులు లేకుండా చేసి, సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తుందని అన్నారు. రోడ్లు, పశువుల షెడ్లు, ఇంకుడు గుంటలు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నియోజకవర్గంలో వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు, కర్ణం సుబ్రహ్మణ్యం, టి అప్పారావు, ఎన్డీయే శ్రేణులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో చోరీ

విశాలాంధ్ర – సామర్లకోట : సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చోరీ ఘటన చోటు చేసుకుంది. దసరా సెలవులు నేపథ్యంలో పాఠశాల మూసి వేసి ఉండడంతో పాఠశాల ఆవరణలో పాత భవనం నుండి కొత్త భవనంలోకి విద్యుత్ సరఫరా నిమిత్తం ఏర్పరిచిన సుమారు రూ. 15000 విలువచేసే విద్యుత్ కాపర్ వైర్‌ను గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. పాఠశాలకు అమర్చిన సీసీ కెమెరాను ధ్వంసం చేసి చోరీకి పాల్పడినట్లు పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల బడి గంట సైతం చోరీ చేసేందుకు విఫలయత్నం చేసి పాఠశాల మైదానంలో పడి వేసి వదిలి వెళ్లిపోయారన్నారు. సుమారు 500 పైబడి విద్యార్థినులు చదువుతున్న పాఠశాలకు నైట్ వాచ్మెన్ లేకపోవడంతో తరచూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం జరుగుతుందని, విషయాన్ని డీఈవో దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. చోరీ ఘటనపై సామర్లకోట పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని హనుమంత్ మాస్టర్ పేర్కొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్ర స్థాయి సదస్సు

విశాలాంధ్ర – అమలాపురం : ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ఐఎఫ్‌టీయూ సంఘాలు ఉమ్మడి రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 18న విజయవాడలో జరుపుతున్నాయి. ఈ సదస్సు జయప్రదం కోసం వేసిన పోస్టర్లు, కరపత్రాలను సోమవారం సాయంత్రం ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు, మూడున్నర చట్టాలు రద్దు చేసే వరకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ నిలిపివేసే వరకు తమ పోరాటం సాగుతుందని, విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్ వంటి స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి కార్మికునికి నెలకు 26వేల రూపాయలు జీతం చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చి, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణరంగ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు నరసింహా, బొడ్డు సత్యనారాయణమూర్తి, పి నాగేశ్వర రావు, రాఘవ, ఎల్లారావు, రాజేష్, నూకరాజు, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల సంతానోత్పత్తి నివారణకు శస్త్ర చికిత్స

జిల్లా కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో వీధి కుక్కల సంఖ్యను తగ్గించే చర్యల్లో భాగంగా వీధి కుక్కల్లో సంతానోత్పత్తిని నివారించేందుకు శస్త్ర చికిత్సలు చేయించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు తీసుకోవాలసిన చర్యలు, మున్సిపాలిటీ సిబ్బంది బదిలీలు, ఖాళీల వివరాలపై సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఏడు మున్సిపాలిటీల కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వీధి కుక్కలకు శాస్త్ర చికిత్సలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్నేహ ఏజెన్సీని ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ స్నేహ ఏజెన్సీ ద్వారా జిల్లాలో వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు శస్త్ర చికిత్స చేయించాలన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తొలి దశలో కాకినాడ జిల్లాలో కాకినాడ పట్టణం, తుని, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట ఏలేశ్వరం, పెద్దాపురం మున్సిపాలిటీలలో సుమారుగా ఐదువేల వీధి కుక్కలకు ప్రణాళిక ప్రకారం శాస్త్ర చికిత్సలు చేయించాలన్నారు. ఇందుకు మున్సిపల్, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పది రోజులు పాటు వీధి కుక్కలు శాస్త్ర చికిత్సలు చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సిబ్బంది బదిలీలు, ఖాళీల సంఖ్య పూర్తి వివరాలపై బుధవారం నాటికి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంహెచ్ఓ డా పృథ్వీచరణ్, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశ రావు, డీడీ కె కృష్ణ మూర్తి, డా గిరిష్, స్నేహ ఏజెన్సీ ప్రతినిధి హేమంత ఇతర అధికారులు పాల్గొన్నారు.

5 మద్యం షాపులకు 152 టెండర్లు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని 5 మద్యం షాపులకు సుమారు 152 టెండర్లు వేసినట్లు పెద్దాపురం ఎక్సైజ్‌సీఐ తెలిపారు. కూటమి ఏర్పడిన తరువాత మద్యం షాపులకు టెండర్ల ప్రక్రియ వారం రోజులుగా కొనసాగింది. మండలంలోని రాజపూడి, కాట్రావులపల్లి, మండల కేంద్రంలోని మూడు షాపులతో కలిపి 5 దుకాణాలకు టెండర్ల ప్రక్రియ కొనసాగింది. ఈ ఐదు షాపులకు సుమారు 152 మంది టెండర్లు వేశారు. టెండర్లు దక్కించుకున్న వారు రేపటి నుంచి షాపులు ప్రారంభిస్తారని సీఐ పేర్కొన్నారు.

పీజీఆర్ఎస్‌లో 120 అర్జీలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి 120 అర్జీలను సోమవారం స్వీకరించినట్టు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం టూరిజం రీజినల్ డైరెక్టర్ బి స్వామి నాయుడుతో కలిసి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యల పట్ల క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి పరిష్కారం చేసే దిశగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై ఆర్డీవోలు సంబంధిత మండల తహాశీల్దారులకు దిశా నిర్దేశం చేయాలని తెలిపారు. రెవెన్యూ 47 , వ్యవసాయ శాఖ 22, పోలీసు 15 , పంచాయతీ రాజ్ 9 , ఇతర శాఖలకు సంబంధించిన 27 అర్జీలు స్వీకరించినట్లు తెలియచేశారు. రాజమండ్రి ఎపి పేపర్ మిల్స్ కి చెందిన మాజీ ఉద్యోగులు వి. శివ రామకిష్ణ తదితరులు డిపాజిట్ చేసిన మొత్తాలకి సంబంధించిన వడ్డీ నీ పేపర్ మిల్ యజమాన్యం నవంబర్ 2023 నుండి చెల్లించడం లేదని ఫిర్యాదు చేసి యున్నారు. యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు సోమవారం ముమ్మిడివరం నియోజక వర్గం ముమ్మిడివరం మండలంలో "పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమం ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) మాట్లాడుతూ 'పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు' రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని, ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ఆధ్వర్యంలో మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయన్నారు. మన ముమ్మిడివరం మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు రెండు దఫాలుగా శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తొలుత సోమవారం ఉదయం అనాతవరం గ్రామంలో శంకుస్థాపన మొదలు పెట్టి తరువాత ముమ్మిడివరం మండలంలో సిహెచ్ గున్నేపల్లి, అయినాపురం, కొత్తలంక, చిన్న కొత్త లంక, మర్లపాలెం, కర్రీ వాని రేవు, గేదెలంక, అన్నంపల్లి, కొమానపల్లి, రాణేలంక, గాడిలంక లంక లంకాఫ్ తానే లంక క్రాప చింతలపూడి పాలెం పల్లవారిపాలెం 15 గ్రామాలలో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరు కాబడిన 31 పనులకు గాను 2 కోట్ల 85 లక్షల రూపాయలతో 5.28 కిలోమీటర్ల సిసి రోడ్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాస రావు, దొమ్మేటి రమణ కుమార్, అంజి బాబు, గుద్దటి జమ్మి, దూడల స్వామి నాయుడు, గోదసి పుండరీష్, గొల్లపల్లి గోపి, యళ్ల ఉదయ్, మిమ్మితి చిరంజీవి, దంగేటి శ్రీనివాస్, కురసాల శివబాబు, గీసాల చంద్రరావు, దాసరి సాయిబాబు, బొంతు నాగరాజు, రేకాడి రాంబాబు, వీరాస్వామి నాయుడు, బొక్క సత్యనారాయణ, సంసాని సత్య నారాయణ, రమేష్, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, కుంచనపల్లి వెంకన్న బాబు, నారాయణ, సురేష్, నాగరాజు వర్మ, పాత్రుని బుజ్జి, రవి వర్మ, అయ్యల శ్రీనివాస్, కోరసిక రాము, బూరుగు కళ్యాణ్, తొత్త రమోడీ జ్యోతి బాబు, కాశి, లాజర్, ఎంపీడీవో ఆచార్యులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పార్థసారథి, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లంపకలోవ హైస్కూల్‌లో సరస్వతి విగ్రహం ధ్వంసం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ జడ్పీ హైస్కూల్ ఆవరణంలో ఉన్న సరస్వతి దేవి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైస్కూల్ పూర్వ విద్యార్థులు కోరు తున్నారు. హైస్కూల్లో వాచ్‌మెన్ వుండి కూడా ఈ అఘాయిత్యానికి పాల్పడటం చాలా దారుణమని విద్యార్థులు అంటు న్నారు. అలాగే హైస్కూల్లో గతంలో కూడా రెండు విద్యుత్ మోటార్లు చోరికి గురైనట్లు పూర్వ విద్యార్థులు తెలియజేశారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

విశాలాంధ్ర - ఆలమూరు : మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి న్యాయస్థానం 15 రోజుల జైలుశిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై ఎం అశోక్ తెలిపారు. వివరాలు ప్రకారం ఈనెల 8వ తేదీన దాకారపు రమేష్ బాబు (45) అనే వ్యక్తి మద్యం సేవించి లారీ వాహనం నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వ హించి, మద్యం సేవించినట్లు తేలింది. దీంతో కేసు నమోదు చేసి అవ్వడిని న్యాయస్థానంలో హాజరుపరిచామని ఎస్సై తెలిపారు. సోమవారం కేసును విచారించిన ఆల మూరు కోర్టు ఇన్చార్జ్ మెజిస్ట్రేట్ నాగేశ్వరరావు నాయక్ నిందితుడికి 15 రోజుల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్సై తెలిపారు.

మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళదాం : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలు చేయాలని, పేదవారికి అందుబాటులో సేవలు వినియోగించాలని చెప్పి అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడివెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ నందు అలియన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నూతన ఎల్ఎంఎఫ్ క్లబ్‌గా అలయన్స్ క్లబ్ పద్మా రామ్ ప్రతిష్టాపన మహోత్సవానికి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు ఎలైవిఎం రావు జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమైంది. అలై పెంకె శివకుమార్ అధ్యక్షునిగా, లైన్‌లో ఉండు తెల్లగా వీరభద్ర రావు కార్యదర్శిగా, వరప్రసాద్ కోశాధికారిగాను ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవిత కాలపు సభ్యత్వం కలిగిన సభ్యుల్ని చేర్పించడం నాకు చాలా ఆనందంగా ఉందని మరింత మందిని అంటే మన జిల్లా 106 నెంబర్ వరకు 106 మంది సభ్యుల్ని చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఎల్ఐవి రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా మరిన్ని సేవలు విస్తరింప చేయాలని ఢిల్లీ హెడ్ ఆఫీస్‌గా మన కార్యక్రమాలు జరుగుతున్నాయని భారత దేశంలో స్థాపించబడిన ఈ సంస్థ విదేశాలకు విస్తరిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బాలచంద్రన్ ప్రకటించిన అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు మరియు గ్రోత్ అచీవ్మెంట్ అవార్డులను గవర్నర్ శ్రీనివాస్‌కు అందజేశారు. తదుపరి అర్థ సంవత్సర అవార్డు ఫంక్షన్ గవర్నర్ శ్రీనివాస్ అధ్యక్షతన అలయ్ జివి రావు ముఖ్య అతిథిగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ ఆరు నెలల నుంచి కష్టపడిన క్లబ్ సభ్యులకు వివిధ పాదాల్లో ఉన్నవారికి సర్వీస్ అవార్డును అలాగే బెస్ట్ సపోర్ట్ అవార్డ్స్‌ని గవర్నర్ అందర్నీ దుస్సాలువాతో వద్ద సత్కరించి ఈ అవార్డులను అందజేశారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరు శిరీష, పూర్వ గవర్నర్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ఏపీ సెక్రటరీ వరలక్ష్మి, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కొయ్యానా కుమారి, పూర్వ గవర్నర్ అలై మునిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో అలయన్స్ 106 జిల్లా ఉప గవర్నర్, కేవివి సత్యనారాయణ, జిల్లా 106 కార్యదర్శి కిరణ్ కుమార్ కోశాధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్, అలయ్ దిలీప్ కుమార్ సదనని, రీజన్ చైర్ పర్సన్ అలై దుర్గా సుభద్ర, స్వాతి హెల్పింగ్ అండ్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు, కార్యదర్శి మద్ద వికాస్, జోన్ చైర్మన్ నాగేంద్ర సుందరి, గణేష్, ఎన్ శ్రీనివాస్, ఎం వెంకటేష్, మణికుమార్, జోన్ చైర్మన్ రజని గౌరీ, వాణిశ్రీ, చెక్క త్రినాథ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ వనము శ్రీనివాసరావు, విజయ్ కుమారి, పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు వివిఎం రావులను ఘనంగా సత్కరించారు.

వెంకట్రావు భౌతిక కాయానికి నివాళులు

విశాలాంధ్ర - రంగంపేట : ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వైసీపీ బీసీ నాయకులు వాసం శెట్టి వెంకట్రావు మృతికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు సోమవారం నివాళులర్పించారు. ఆయనతోపాటు పార్టీ మండల అధ్యక్షులు సత్తి రామకృష్ణారెడ్డి ,పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీ మోహన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ కుమారి, నల్లమిల్లి వెంకటరెడ్డి ఉన్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బాలదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు సోమవారం ఘనంగా ప్రారంభమై దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగింపు అనంతరం అమ్మవారిని సుందరంగా అలం కరించి ప్రత్యేక వాహనంపై ఉంచి ఊరేగించారు. ఊరేగింపును దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావు , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్య నారాయణ, కోశాధికారి కామిశెట్టి దుర్గారావు, సభ్యులు పైడికొండల శివయ్య గారపాటి అప్పారావు, వెంకటకృష్ణ, శాస్త్రయుక్తంగా ప్రారంభించారు అమ్మవారి విగ్రహాన్ని ఊర చెరువులో నిమజ్జనం చేశారు

పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధులలో మేళ తాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి బాబ్జి, కుమారులు మణికంఠ, రాము, పూల డెకరేషన్ , ప్రసాదం వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు, ఈదుగంటి శివరాం ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు, గన్నమని సత్య ప్రసాద్ రమాదేవి దంపతులు, కొయ్యలమూడి సురేంద్రనాథ్ చటర్జీ, మొక్కపాటి శ్రీనివాసరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, మొగలపు లక్ష్మణరావు, గన్న మని సత్యనారాయణ, ఆలయ అర్చకులు వై. సుజన శర్మ, రామకృష్ణ శర్మ, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రంగా శ్రీను

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రంగా శ్రీనుని ఎంపిక చేస్తూ సోమవారం తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రంగా శ్రీను మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ మండల అధ్యక్షుడు పదవికి అన్ని విధాల న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తి సూర్యనారాయణ రెడ్డి క్షేమం

విశాలాంధ్ర - అనపర్తి : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కారు ప్రమాదానికి గురైనప్పటికీ కారులో ఉన్న వారంతా క్షేమంగానే ఉన్నారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రయాణిస్తున్న కారు రామచంద్ర పురం మండలం ఓదూరు వద్ద ప్రమాదానికి గురి కావడంతో వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆందోళనకు గురయ్యారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా క్షేమంగా ఉన్నారనే వార్త వెలువడటంతో నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

గ్రామాల అభివృద్ధికి 'పల్లె పండుగ' దోహదం

- రూ.15.25 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం : గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ ఎంతగానో దోహదపడుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి,బిజెపి ఇన్ చార్జి నీరుకొండ వీరన్న చౌదరి కలిసి నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో రూ.15.25 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించడంతో పాటు సిసి డ్రైన్, పెండింగ్ లో ఉన్న వివిధ కమ్యూనిటీ భావనలు పూర్తి చేసేందుకు పలు అభివృద్ధి పనులు , నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధిలో పరుగులు తీస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు ఏళ్లు కాలంలో గ్రామాభివృద్ధిని నిర్వీర్యం చేస్తే అందుకు భిన్నంగా పట్నాలతో సమానంగా పల్లెలను అభివృద్ధి చేసేందుకు ప్రవేశ పెట్టిన పల్లె పండుగ అనే నూతన కార్యక్రమాలు ఉపయోగపడుతుందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో 73 పంచాయతీలకు సంబంధించి 84 గ్రామాల్లో కనీవిని ఎరుగని విధంగా ఏకకాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. పల్లెల్లో పండగ వాతా వరణం నెలకుందని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేపడతామని తెలిపారు. వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, టీడీపీ ఇన్ చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరిలకు వివిధ గ్రామాల మహి ళలు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, జనసేన పార్టీ మండల కన్వీనర్ వెగిశెట్టి రాజు, కూటమి నాయకులు తోట రామ కృష్ణ, నూనె వెంకన్న, పేపకాయాల విష్ణు,దేశాల శ్రీను, ద్వారంపూడి నాగ మునేశ్వరరావు,అడబాల గణపతిరావు, చిట్టిప్రోళ్ళ పద్దరాజు, చిట్టిప్రోళ్ళ సత్తి బాబు, నాతీపం జాన్, నాతీపం దొర,వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం: చెరువుల ఆక్రమణల పై చర్యలు తీసుకోవాలి. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి అధ్యక్షతన జరిగిన మీ కోసం ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్య క్రమంలో చినకొండేపూడి గ్రామానికి చెందిన న్యాయవాది చిడిపి నకుల సురేష్ మండల వ్యాప్తంగా చెరువులు ఆక్రమణలు జరిగాయని, వీటిని తొలగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అర్జీ సమర్పించారు. ఈ పిర్యాదులో మండలంలో చిన్న కొండేపూడి నాగంపల్లి సీతానగరం కూనవరం మొదలగు గ్రామాలలో ఉపగ్రహ ఛయా చిత్రాలను అనుసరించి ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని, ఇప్పటికే ఈ విషయాన్ని రెండుసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. కానీ ఏ చర్యలు తీసుకోలేదు అని ఇపుడు ఈ అర్జిలో 24 పేజీల ఆయా చెరువులకు సంబంధించి ఉపగ్రహ ఛాయాచిత్రాలను జత చేశామని, అధికారులు స్పందించి చెరువుల ఆక్రమాలను తొలగించి చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా నకుల సురేష్ మాట్లాడుతూ ఈ అర్జీ పై అధికారుల స్పందించకపోతే ఈ చెరువుల ఆక్రమాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి చెరువులు ఆక్రమణల తొలగించే వరకూ పోరడతామని అన్నారు.

ఎండు తెగులుతో రైతులు కుదేలు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా 21 గ్రామపంచాయతీలు పరిధిలో 12,500 ఎకరాలలో ఖరీఫ్ సాగులో వరి సాగు చేస్తున్నారని ప్రభుత్వ అంచనాలు. కానీ ప్రాథమిక అంచనాల ప్రకారం వరదకు వల్ల ప్రస్తుతం సాగు జరిగే విస్తీర్ణం పది వేలు మాత్రమే ఉంటుందని రైతులు అంటున్నారు.అయితే గత ఏడాది ఖరీఫ్ సుమారుగా 13500 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ ఏడాదితో పోలిస్తే 3500 ఎకరాల్లో విస్తీర్ణం తగ్గిందని చెప్ప వచ్చు. ఇంత వరకూ బాగానే ఉన్నా మిగిలి ఉన్న వరిలో కూడా వాతావరణ మార్పుల వలన అధిక ఉక్క పోతతో ఎండు తెగులు ఆశించి సుమారు అన్ని గ్రామాలలో రెండు నుండి మూడు వేల ఎకరాలు రైతులు నష్ట పోయే పరిస్థితి ఏర్పడింది. మూలిగే నక్క పై తాటికాయ పడ్డ అన్న సందాన అసలే వరుస తుఫానులతో వరదల వల్ల రైతులు పంటలు మునిగి నష్ట పోయారు, దానికి తోడు ఈ ఎండు తెగులు రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రస్తుతం చేతికి వచ్చిన పంట ఉండగా సోమవారం తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఒక మోస్తారు నుండి భారీ వర్షం కురిసింది. దీనితో అక్కడ అక్కడ వరిలో సాంబా రకం పడి పోయాయి. ఇలా అన్ని రకాల రైతులను ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నిండా ముంచింది. ఇంత వరకూ జూలై నెలలో పంట నష్టపోయిన రైతులకు వరదల నష్ట పరిహారం పడక పోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నాయకులు, అధికారులు సత్వరమే స్పందించి రైతులను ఆర్థికంగా అన్ని రకాల ఆదుకోవాలని రైతులు, సామాన్య ప్రజలు సైతం ముక్త కంఠంతో కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

విశాలాంధ్ర - సామర్లకోట : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మండలం పవర్ చంద్రంపాలెం, నవర గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పల్లె పండుగ అభి వృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఎంపీ, ఎమ్మెల్యే, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు)పాల్గొన్నారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది అన్న ఉద్దేశంతో గ్రామాల్లో అభివృద్ధి చేపట్టాలని పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీసుకున్నట్లు చెప్పారు. దశలవారీగా పల్లె పండుగలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైన్లు నిర్మిస్తారని అన్నారు.ఈ సందర్భంగా రూపాయలు రెండు కోట్ల ఐదు లక్షలు ఏమిటో పవర-నవర రహదారి, చంద్రంపాలెం-నవర మధ్య రహదారి, నవర ఎస్సి పేటలో సిసి డ్రైన్ల నిర్మాణం పనులకు వారు కొబ్బరికాయలు కొట్టి శంకు స్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వివివి లక్ష్మణరావు, ఎంపీడీవో కాదా హిమ మహేశ్వరి, ఉపాధి హామీ ఏపీవో ప్రభాకర్ రావు, మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు తోటకూర శ్రీనివాస్, బాబులు, డాక్టర్ దమ్మాల వెంకట్, తోట నాగబాబు, దమ్మాల శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థికి బంగారు పథకం

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ మూడో సంవత్సరం చదువుతున్న కె సాంబ శివరావు, ఇటీవల రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో షాట్ పుట్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడని, జూనియర్ నేషనల్ లెవెల్ పోటీలకు అర్హత సాధించారని ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌టివివిఎస్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం ఎంతో సంతోషకరమైన విషయం అని సంతోషం వ్యక్తం చేశారు. జూనియర్ నేషనల్ లెవెల్ పోటీలలో కూడా సాంబశివరావు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డీన్ ఏ మాధవరావు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ మురళి మోహన్, కె శేఖర్ పాల్గొన్నారు.

సూరి భగవంతం స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : భారత రక్షణ క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాలలో భారతదేశం నిలపడంలో డాక్టర్ సూరి భగవంతం పాత్ర ఎంతో ప్రముఖమైనదని, అటువంటి వ్యక్తి మన ప్రాంతం వారు కావడం మనకెంతో గర్వకారణమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ వేద శాస్త్ర పాఠశాల ఆవరణలో డిఆర్డిఓ పూర్వపు డైరెక్టర్ జనరల్,రక్షణ శాఖా మంత్రి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా. సూరి భగవంతం 115వ జయంతి సందర్భంగా డా. సూరి భగవంతం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ డా.జి.సతీష్ రెడ్డిలతో కలిసి మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశ రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచపటంలో భారత దేశం ప్రముఖ స్థానంలో నిలపడంతో భారత మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం, డా.సూరి భగవంతం వంటి వారు వేసిన పునాదులేనన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో విశిష్ట కృషి చేసిన వారిని ప్రతీ సంవత్సరం ఎంపిక చేసి, డా. సూరి భగవంతం పేరుమీదుగా అవార్డు ప్రదానం చేసేందుకు ట్రస్ట్ నెలకొల్పాలన్నారు. ఇందుకు తాను 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తున్నామని మంత్రి తెలియజేసారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ డా.సూరి భగవంతం నోబెల్ బహుమతి గ్రహీత డా. సి.వి.రామన్ ప్రియ శిష్యులని, బెంగుళూరులోని టాటా ఏరోస్పేస్ రక్షణ సంస్థకు డా. సి. వి. రామన్ అనంతరం డైరెక్టర్ అయ్యారన్నారు. అనంతరం డా.సూరి భగవంతం జీవిత చరిత్రపై ప్రచురించిన "వైజ్ఞానిక క్రాంతికిరణం" బ్రోచర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా డా. సతీష్ రెడ్డిని, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, తదితరులను మంత్రి సన్మానించారు. అనంతరం డా. సతీష్ రెడ్డి మంత్రి కొలుసు పార్థసారధిని పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డా.సూరి భగవంతం ఫౌండేషన్ ఫౌండర్, డైరెక్టర్ ఎస్. బి. రామ్, నేషనల్ బుక్ ట్రస్ట్ సభ్యులు జి. వల్లీశ్వర్, నూజివీడు ఆర్డీఓ వాణి , పంచాయతీ రాజ్ ఈ ఈ బాపురెడ్డి,వేద పాఠశాల కార్యవర్గ సభ్యులు సూరి శర్మ, సలాక రఘునాధ శర్మ, దోర్బల ప్రభాకర శర్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

నిర్ణీత కాల వ్యవధిలో

హామీలను పూర్తి చేసేందుకు ప్రణాళికలు

విశాలాంధ్ర - నిడదవోలు : పల్లెలు అభివృద్ధి చెందాలన్న ఆలోచనతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగా నిడదవోలు రూరల్ మండలంలో 9 రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిడద వోలు నియోజకవర్గం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతితో కలిసి రాష్ట్ర పర్యా టక, సాంస్కృతిక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రూ. 3 కోట్ల విలువైన సీసీ రోడ్లకు శంకు స్థాపన చేశారు. రాష్ట్రం లోని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం నిధులు అత్యధి, కంగా మంజూరు చేయించుకున్న తొలి ఎమ్మెల్యే తానేనని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో డ్రెయిన్లు, ఆర్ అండ్ బి రోడ్లు, నిరుపేదల ఇళ్ల నిర్మాణం తదితర అభి వృద్ధి కార్య క్రమాలను చేపట్టి గ్రామాలను అభివృద్ధి పథం వైపు తీసుకెళ్తా మన్నారు. కూటమి ప్రభుత్వం అధి, కారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ల పంపిణీ, రూ.1600 కోట్ల రైతు బకాయిలు విడుదల కార్య క్రమాలను చేపట్టిందన్నారు. పరిపాలన అనుభవం ఉన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, పేద ప్రజల కంట కన్నీరు తుడిచే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రపంచంలోనే ఉక్కు మనిషిగా పేరొందిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృ త్వంలో రాష్ట్రం అభి వృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. కేబినెట్ భేటీ అనంతరం ప్రభుత్వంతో మాట్లాడి ఎర్రకాలువ ద్వారా నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ విడుద లకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పల్లె పం డుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఉపాధి హామీ పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసే లాగా ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేస్తామ న్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధికారులు, ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి, జడ్పీటిసి కొయ్యే సూరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతి నిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బంధం చంద్రయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : స్వాతంత్ర సమర యోధుడు మన్యం గిరిజన ప్రజల ఆర్థిక అభివృద్ధికి పాటుబడిన మహోన్నతమైన వ్యక్తి ద్వారా బంధం చంద్రయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టి సమితి స్థానం కల్పించి గిరిజన ప్రాంతాలలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కోరారు రాజమహేంద్రవరంలో మంత్రి దుర్గేష్‌ను డి సువర్ణ రాజు సామాజికవేత్తలు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు ద్వారా బంధం చంద్రయ్య జీవిత చరిత్ర పుస్తకాలను మంత్రి దుర్గేష్‌కి అందజేశారు . ఈ సమావేశంలో జాతీయ యువజన సంఘాల ఉపాధ్యక్షుడు మధు అని శెట్టి ద్వారకాతిరుమల మండలం

జనసేన పార్టీ నాయకుడు కరకల్ల శ్రీను చిలుకూరి ఫణి జనసేన నేతలు పాల్గొన్నారు.

34 కిలోల గంజాయితో యువకుడి అరెస్టు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలో భాగంగా సి రాయవరం వద్ద ఉన్న సత్తెమ్మ తల్లి గుడి వద్ద 34 కిలోల గంజాయితో వ్యక్తిని, ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు ప్రత్తి పాడు సిఐ బి సూర్య అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ స్థానిక పోలీస్ స్టేషన్లో విలే కరుల సమావేశం నిర్వహించి వివరాలను తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రమ్ పాటిల్ ఆదేశాల ప్రకారం జిల్లాలో అక్రమ గంజాయి వ్యాపారం నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ నిఘాలో భాగంగా ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో సి రాయవరం గ్రామం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదివారం చెన్నైకు చెందిన పుగాజ్ హేంది అను వ్యక్తి గంజాయికి బానిసై గంజాయి తాగుతూ మిగిలిన గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నాడు. స్థానిక వైజాగ్ కాలు వద్ద ఉన్న సత్తెమ్మ తల్లి గుడి వద్ద పోలీసుల తనిఖీలలో 34 కిలోల గంజాయితో ఈ వ్యక్తి పట్టు పడ్డాడని తెలిపారు. గంజాయి తరలించేందుకు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామని సిఐ తెలిపారు. అలాగే గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై ఎన్‌డిపిఎస్ చట్టప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు.

సకాలంలో సత్వర న్యాయం

- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర - కాకినాడ : సోమవారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 50 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన వీజీఎ భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పోరాట యోధుడు సాయిబాబా : సీపీఐ

విశాలాంధ్ర - ఆలమూరు : మానవహక్కుల పోరాటయోధుడు, దివంగత ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందరూ ఇచ్చే నిజమైన నివాళి అని ఆలమూరు సీపీఐ మండల కమిటీ సభ్యులు అన్నారు. మండల కార్యదర్శి రామకృష్ణ, వి శ్యామ్, జె ఏసురాజు, జి వెంకట్రావు, జి రవికుమార్ కలిసి సోమవారం ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాపం ప్రకటించారు. వారు మాట్లాడుతూ సాయిబాబా అరుదైన వ్యక్తిత్వం గల ప్రజా మేధావని, ఆయన మరణం రాజ్యం చేసిన హత్యయని, పదేళ్ళ జైలు నిర్బంధంలో కనీస వైద్య సహాయం అందించకుండా ఆయన మృతికి కారణమయిందని, బుద్ధి జీవులు, ప్రజలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రశ్నించాలని వారు పిలుపునిచ్చారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - బిక్కవోలు: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాలు, రాష్ట్రం పూర్తిగా అభివృద్ధికి దూరమైందని, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభు త్వం సీసీ రోడ్లకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పల్లె వారోత్సవాల్లో భాగంగా బిక్కవోలు మం డలం కొంకుదురులో రూ.15 లక్షల 79 వేలు వ్యయంతో నిర్మించే సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే నల్లమిల్లి సోమవారం ప్రారంభించారు.

రాష్ట్రస్థాయి ఖో- ఖో పోటీలకు యస్మిత

విశాలాంధ్ర - కరప : కరప సక్కు సూర్య నారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని యస్మిత నాగమహి రాష్ట్రస్థాయిలో జరుగు కోకో పోటీలకు అండర్ 17 జూనియర్ విభా గంలో ఎంపికయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఈటి శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలు తమిళ నాడు రాష్ట్రంలో నిర్వహిస్తారని ఆంధ్ర తరఫున పాల్గొంటారని పిఈటి శ్రీనివాస్ తెలి పారు. ప్రధానోపాధ్యాయులు ఎఎంసీ చైర్మన్ దుర్గారావు, ఎం శ్రీని వాస్, స్టాఫ్ సెక్రటరీ మారిశెట్టి శ్రీరామచంద్రమూర్తి, బి చంద్రశేఖర్, సిహెచ్ కృష్ణ, సత్యనారాయణ, స్వర్ణరాణి, ప్రసాద్‌కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా 'పల్లె పండుగ' వారోత్సవాలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలో అనేక గ్రామాల్లో ఘనంగా పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఏలూరు, చిన శంకర్లపూడి, పెదశంకర్లపూడి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ గత ప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేసి, పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం, పంచాయతీలకు నిధులు లేకుండా చేసి, సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చేసిం దన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తుంది అన్నారు. రోడ్లు, పశువుల షెడ్లు, ఇంకుడు గుంటలు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నియోజకవర్గంలో వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో కుమార్ బాబు, ఏపీఎం వెంకటల్, డ్వామ ఏపీడి భాను ప్రకాష్, ఏపీవో కుమార్ స్వామి, జన సేన పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, బీజేపీ నాయకులు సింగిలి దేవి సత్తిరాజు, యళ్ల జగదీష్, కొమ్ముల కన్న బాబు, సర్పంచులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గండేపల్లి : పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని ఆయా గ్రామ పంచాయతీలలో పండుగ వాతావరణంలో నిర్వహించవలసింది గాను, గ్రామపంచాయతీ సర్పంచులకు, ఎంపీటీసీలకు అందరు ప్రజా ప్రతినిధులకు షెడ్యూల్‌తో కూడిన ఆహ్వానాన్ని అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించవలసిందిగానూ, కార్యక్రమం నిర్వహించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా ఎంపిడిఓ నాది బుజ్జి సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ పరిపాలనాధికారి చంద్రరావు, ఏపీవో గంగాభవాని, ఉపాధి హామీ సిబ్బంది, ఇంచార్జి విస్తరణాధికారి పాల్గొన్నారు.

మెడ్ యునైటెడ్ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆత్రేయపురం మండలంలో ఆరోగ్య పరిరక్షణకు నూతన వరవడితో కూడిన మెడ్ యునైటెడ్ క్లినిక్, కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మెడ్ యునైటెడ్ క్లినిక్‌ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ చైతన్యరాజు, మేనేజింగ్ డైరెక్టర్ రవి వర్మ, ఆకుల రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం మెడ్ యునైటెడ్ క్లినిక్ ప్రారంభోత్సవం జరిపిన చైర్మన్ చైతన్య రాజుకి, ఎండీ రవివర్మకి కృతజ్ఞాభివందనం దుశ్శాలువత, ఫీకానా ఆత్రేయపురం పూతరేకులతో చిరుసత్కారం చేసిన గాదిరాజు ప్రసాదరాజు, దండు సుబ్బరాజు, ముదునూరి బండకిష్టంరాజు, వేగేశ్న ప్రసాదరాజు, దండుబుజ్జి, చంపాటి ధర్మరాజు, వేగిరాజు బుల్లిబాబు, కనుమూరి సీతారామరాజు, గ్రామ ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

1న దీపావళి : పంచాంగ కర్తలు

విశాలాంధ్ర - అమలాపురం : నవంబర్ 1న దీపావళి చేసుకోవాలని రాష్ట్ర పంచాంగ కర్తల సమాఖ్య సభ్యుడు ఉపద్రష్ట నాగాదిత్య తెలిపారు. అమలాపురంలోని వేదుక మందిరంలో నాగాదిత్య ఆధ్వర్యంలో పంచాంగ కర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాదిత్య మాట్లాడుతూ సమాఖ్య అధ్యక్షుడు త్రిభాష్యం సుబ్రహ్మణ్య శర్మ, సమాఖ్య కార్యదర్శి పొన్నులూరి శ్రీనివాస్, 47 మంది పంచాంగ కర్తలు 1న చేసుకోవాలని అన్నారని తెలిపారు. రాష్ట్ర పురోహిత సమాఖ్య ఉపాధ్యక్షుడు ఉపద్రష్ట నాగార్జునదిత్య మాట్లాడుతూ ద్రుక్ గణితము ప్రకారం అక్టోబర్ 31 గురువారం మధ్యాహ్నం వరకు ఉంటుందని అన్నారు. ధర్మశాస్త్రాల నిర్ణయం ప్రకారం శుక్రవారం జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులిపాక చంద్రశేఖరశర్మ, గొర్తి పట్టాభిశాస్త్రి, కారుపర్తి నాగమల్లేశ్వరరావు, విక్రమాదిత్య, విమలాదిత్య పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన

విశాలాంధ్ర - అనపర్తి : నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజల నెత్తిన తైలం పూసారని అందుకే ప్రజలు వైనాట్175 నుంచి 11 సీట్లకు పరిమితం చేసారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా దుప్పలపూడి, పేరా రామచంద్రపురం, లక్ష్మీనరసాపురంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఆర్ నాగు, సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి శేషారత్న, కర్రి వెంకటరామారెడ్డి, తాతా రెడ్డి కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా కుంతీదేవి జాతర

విశాలాంధ్ర - ఉంద్రాజవరం: మండలంలోని సూర్యారావు పాలెంలో సోమవారం కుంతీదేవి జాతర ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన అమ్మవారి వాహనాన్ని అంగరంగ వైభవంగా, గ్రామంలోని వాడవాడలా ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, యువత రోడ్డు పొడవునా నిలబడి వీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మెండే లలిత కుమారి, కమిటీ సభ్యులు జాతరను పురస్కరించుకొని గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా శాంతియుతంగా పూర్తయ్యేందుకు సహకరించిన ఉండ్రాజవరం ఎస్సై జి శ్రీనివాస్, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ధమ్మ చక్ర ప్రవర్తన దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట గ్రామంలోవాసుదేవ నగర్‌లోని భగవాన్ బుద్ధుని ప్రతిమ వద్ద 2568వ అశోక విజయదశమి, 68వ ధమ్మ చక్ర ప్రవర్తన దినోత్సవం (అంబేద్కర్ ధమ్మ దీక్ష స్వీకరించిన రోజు) సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధమ్మ ప్రబోధకులు అరియ నాగసేన బోధి మాట్లాడుతూ విజయ దశమి భారతీయ నాగులైన బౌద్ధుల పండుగ అని, లోక కళ్యాణం కోసం అహింసా మార్గంలో ప్రజలను తన కన్న బిడ్డలు వలె చూసుకొని సామ్రాట్ అశోకుడు రాజ్య కాంక్షకు స్వస్తి పలికి బహుజన హితాన్ని, సుఖాన్ని కాంక్షించారని, ఈనాటి పాలకులు, రాజకీయ నాయకులు అశోకుని ధమ్మ విధానం గురించి, అశోకుని పాలనా విధానం గురించి తెలుసుకొని స్వార్థాన్ని విడనాడి ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. డా అంబేద్కర్ 2500 సంవత్సరాల సందర్భంగా అశోక విజయ దశమి నాగపూర్‌లో 1956 అక్టోబర్ 14న సుమారు 8 లక్షల మందితో ధమ్మ దీక్ష స్వీకరించి ప్రబుద్ధ భారత్‌గా మన దేశాన్ని మలచాలని ఆయన కల అని అంబేద్కర్ బాటలో అందరూ నడవాలని అప్పుడే ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉంటారని నాగసేన బోధి అన్నారు. అంబేద్కర్ ఫోటో ,విగ్రహాలు పెట్టుకోవడం కాకుండా అంబేద్కర్ పుస్తకాలు చదవడం, అంబేద్కర్ చెప్పినట్లుగా ధమ్మ దీక్ష కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఇంటా వ్యాప్తి చేయడానికి అందరూ ముందుకు రావాలన్నారు. బిఎస్పీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించినది మంచి జీవితాన్ని కొనసాగించడం కోసమేనని మనందరం చెడును వదిలిపెట్టి మంచిని పెంచాలని కోరారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇన్‌చార్జ్ సాదే నేరంద్ర బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ధమ్మ దీక్షను అందరూ తీసుకోవాలని కోరారు. మతాలకతీతంగా ధర్మాన్ని ఆచరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాకా కృష్ణారావు, శేఖర్, వెంకీ, దుర్గా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొలుతగా త్రిశరణాలు మరియు పంచశీలాలను పఠించారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ గుణ్ణం రాంబాబు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తుల తీర్మానం మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే సిమెంటు రోడ్లు పనులకు భూమి పూజ కార్య క్రమం నిర్వహించారు. సర్పంచ్ గుణ్ణం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే దేశ అభివృద్ధని, పల్లె పండుగ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు.